www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం 9, ఆగస్టు 2024 పేజీలు : 4



# జాతీయ రహదారులకు ఇరువైపులా సర్వీసు రోడ్లు

జిల్లా సరిహద్దుల వరకు నివేదికలు ఇవ్వాలన్న మంత్రి తుమ్మల

ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్) ఖమ్మం

ఖమ్మం-విజయవాడ, నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి ఇరువైపులా జిల్లా సరిహద్దుల వరకు రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేసేందుకు అసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో అన్నారు. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధిపై అధికారులతో గురువారం తన క్యాంప్ ఆఫీసులో రివ్యూ నిర్వహించారు. జాతీయ రహదారుల నిర్మాణాలు సాగుతున్నందున జిల్లా సరిహద్దుల వరకు సర్వీసు రోడ్డు నిర్మించే విధంగా సమగ్ర నివేదిక వెంటనే సిద్ధం చేసి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి సమర్పిస్తామన్నారు. అదేవిధంగా ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు కొరకు ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి అనుమతి వచ్చిందన్నారు. ఖమ్మం పట్టణంలోకి ప్రవేశం కొరకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు అనుమతి వచ్చిందని..పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరా నియోజకవర్గంలో పర్యటన ఉన్నందున ఖమ్మం-అశ్వారావుపేట రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని సూచించారు. వైరా బ్రిడ్జి మరమ్మతులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు.



## సీఎం రైతు సదస్సును విజయవంతం చేయాలి

- వైరాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపు..

2లో

# 'ధరణి'ని శాశ్వతంగా తుది ముట్టించాలి

- రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- సీతారామ ప్రాజెక్ట్ రీజియన్ పేరుతో బీఆర్ఎస్ పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసింది..
- కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లో సముచిత స్థానం కల్పించాలి
- సీతారామ 1 లక్ష 75 వేల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు 93. కోట్లు ఖర్చుపెట్టి 9.6 కిలోమీటర్లు ఏన్కూరు వద్ద లింక్ కెనాల్ ఏర్పాటు చేశాం
- నెలాఖరు కల్లా 4.5 ఇల్లు ప్రారంభిస్తాం

ఖమ్మం/తల్లాడ (అక్షరంన్యూస్) **సత్తుపల్లి:** ఎన్నికల సమయంలోనే చెప్పాం కాంగ్రెస్ వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రాష్ట్రంలో ధరణితో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ధరణి శాశ్వతంగా తుది ముట్టించాలని రాష్ట్ర రెవిన్యూ అండ్ సమాచార శాఖ

మిగతా2 లో..



# బోధకాలు నివారణకు ప్రత్యేక చర్యలు

- ఆగష్టు 10 నుండి 25 వరకు ప్రత్యేక కార్యక్రమాలు
- కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,కలెక్టరేట్ మినీ సమావేశం మందిరంలో బోదకాలు నివారణ కార్యక్రమం పై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, మన జిల్లాలో బోదకాలు నివారణకు పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకున్నామని, ఈనెల 10వ తేదీ నుండి (231) బూతుల వారిగా అధికారులను నియమించి క్షేత్రస్థాయిలో అంగన్వాడి,

మిగతా2 లో..




## విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి అక్షరం న్యూస్: జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలైన పాఠశాలలు, కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మిగతా2 లో..

# ఉండేది వెళ్లేది ఎవరు..?

## కారు దిగి.. హస్తంతో చేయి కలిపి..!?



2లో

**కరీంనగర్ /చిగురుమామిడి/ (అక్షరం న్యూస్):** పంచాయతీ ఎన్నికలు త్వరలో రానున్న నేపథ్యంలో చిగురుమామిడి మండలంలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మండలంలోని బి.ఆర్.ఎస్ నాయకులు గందరగోళంలో పడిపోయారు. దీంతో వారి రాజకీయ భవిష్యత్తు ఏమవుతుందోననే ఆందోళన చెందుతున్నారు. బి ఆర్ ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లేందుకు కొంతమంది నాయకులు వ్యూహాలు పన్నుతున్నట్లు సమాచారం. పంచాయతీ ఎన్నికల్లో పట్టుకోసమే మండలంలో స్వార్థ రాజకీయాలకు తెర లేపుతున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు కారు దిగి హస్తంతో చేయి కలిపేందుకు బి.ఆర్.ఎస్ నాయకులు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అందుకోసం ముహూర్తం సైతం ఖరారు చేస్తున్నట్లు మండలంలో పలువురు విస్తృతంగా చర్చించుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు, చిగురుమామిడి మండలానికి చెందిన స్థానిక బి ఆర్ ఎస్ నాయకులతో మంచి సంబంధాలు ఉన్నాయి.

# జాతీయ రహదారులకు ఇరువైపులా సర్వీసు రోడ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఖమ్మం-విజయవాడ, నాగపూర్ అమరావతి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి ఇరువైపులా జిల్లా సరిహద్దుల వరకు రైతులు తమ పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా సర్వీసు రోడ్లు ఏర్పాటు చేసేందుకు అసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జాతీయ రహదారుల ప్రాధికారిక సంస్థ అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో అన్నారు. జిల్లాలో చేపట్టిన జాతీయ రహదారుల అభివృద్ధిపై అధికారులతో గురువారం తన క్యాంప్ ఆఫీసులో రివ్యూ నిర్వహించారు. జాతీయ రహదారుల నిర్మాణాలు సాగుతున్నందున జిల్లా సరిహద్దుల వరకు సర్వీసు రోడ్డు నిర్మించే విధంగా సమగ్ర నివేదిక వెంటనే సిద్ధం చేసి అందిస్తే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి సమర్పిస్తామన్నారు. అదేవిధంగా ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు కొరకు ప్రాజెక్టు డైరెక్టర్ నుంచి అనుమతి వచ్చిందన్నారు. ఖమ్మం పట్టణంలోకి ప్రవేశం కొరకు ధంసలాపురం బోనకల్ రోడ్డు దగ్గర ఎగ్జిట్ మరియు ఎంట్రీ పాయింట్లు మరియు సర్వీస్ రోడ్లు అనుమతి వచ్చిందని..పనులు ప్రారంభించనున్నట్లు అధికారులు మంత్రికి వివరించారు. ఈ నెల 15న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైరా నియోజకవర్గంలో పర్యటన ఉన్నందున ఖమ్మం-అశ్వారావుపేట రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చాలని సూచించారు. వైరా బ్రిడ్జి మరమ్మతులకు అవసరమైన మరమ్మతులు చేపట్టాలన్నారు.

# రైతు సదస్సును విజయవంతం చేయాలి

**ఖమ్మం/వైరా ఆగస్టు 8 (అక్షరంన్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవం ఆగస్టు 15న వ్యవసాయ రైతాంగ సదస్సు లో పాల్గొంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొంటారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గురువారం వైరా శాంతినగర్ సమీపంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ స్థలాలను పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాలోతు రాందాస్ నాయక్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ రెవెన్యూ అధికారులు ఏసిపి రహమాన్ పరిశీలించారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నిర్మాణం చేపట్టిన సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ లను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారన్నారు. వైరాలో ఒంటిగంటకు సభ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతాంగ సంక్షేమ పథకాలపై రుణమాఫీ సంబరాలు జరపాలన్నారు. రైతు సదస్సులో శాఖల వారీగా స్టాల్స్ ఏర్పాటు చేస్తా మన్నారు. ఈ రైతాంగ సభ రాష్ట్రంలో చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను అన్ని ప్రాంతాలకు అందించేందుకే సీతారామ ప్రాజెక్ట్ నిర్మించామాన్నారు. ఆగస్టు 15న ప్రాజెక్టు కెనాల్ ద్వారా గోదావరి జనాలను వైరా రిజర్వాయర్ లోకి




అనుసంధానం చేస్తామాన్నారు. ఒకవైపు కృష్ణా జలాలు ఒకవైపు గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందటం ఈ ప్రాంత రైతాంగానికి అదృష్టం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉమ్మడి ఖమ్మం జిల్లా పై ఎంతో అభిమానం ఉంది. జిల్లాను అన్ని రంగాలలో సీఎం సహకారంతో అభివృద్ధి చేస్తాం .. రైతు సదస్సును ఈ ప్రాంత రైతులంతా విజయవంతం చేయాలి మంత్రి కోరారు కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# ఉండేది ఎవరు..? వెళ్లేది ఎవరు..?

(మొదటి పేజీ తరువాయి)

కష్టకాలంలో నాయకులను ఆదుకున్న మాజీ ఎమ్మెల్యే కు వెన్నుపోటు పొడిచేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.సొంత పార్టీని గడ్డుకాలంలో ఎదిరించలేక పార్టీ వీడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ తో మంతనాలు చేస్తున్నట్లు ఈ మేరకు సమాచారం. మరి బి ఆర్ ఎస్ పార్టీలో ఉండేది ఎవరో..? వెళ్లేది ఎవరో..? కాస్త వేచి చూడాల్సిందే.

# విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పన పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మంజూరైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన చివరి దశ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాలలో అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, త్రాగునీటి సరఫరా, విద్యార్థులకు గర్భిణీ స్త్రీలకు అవసరమైన టాయిలెట్లు ఉండే విధంగా చర్యలు తీసుకోవా లని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు రూపొందించి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, త్రాగునీరు, టాయిలెట్లు, అక్కడ ఉన్న ఇతర మరమ్మత్తులు మొదలగు పనులు చేపట్టుటకు అవసరమైన ప్రతిపాదనలను వెంటనే రూపొందించాలని, అసిస్టెంట్ ఇంజనీర్లు వెంటనే కేజీబీవీలను సందర్శించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఈఈ గిరీష్ బాబు, రోడ్లు భవనాల శాఖ ఈఈ భావసింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోధకాలు నివారణకు ప్రత్యేక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

ఆశ కార్యకర్తలను, ఏ ఎన్ ఎం, ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించి కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అన్ని సంక్షేమ హాస్టల్లో, విద్యాసంస్థలు, స్వయం సహాయక బృందాలు, ప్రతి ఒక్కరిలో బోదకాలు నివారణ మాత్రలు, ఎలా వేసుకోవాలో తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఆగష్టు 10 నుండి 12 వరకు బూత్ లెవెల్, 13 నుండి 22 వరకు ఇంటింటికి , 23 నుండి 25 వరకు మిస్సింగ్ అయిన వారికి ఈ మాత్రలు అందజేయడం జరుగుతుందని అన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ, క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు కలిసి ఈ బోదకాలు నివారణ కార్యక్రమం లో పాల్గొని జిల్లాను బోదకాలు నివారణ జిల్లాగా ప్రకటించేందుకు అందరు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ ప్రమీల, డాక్టర్ నాగేశ్వరరావు, డిఇఓ రామారావు, డి ఏ ఓ అభిమన్యుడు, జడ్పీ సీఈఓ నర్మదా, బి డబ్ల్యు ఓ వరలక్ష్మి, పురుషోత్తం, రామకృష్ణ, రాజ్ కుమార్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణిని శాశ్వతంగా తుది ముట్టించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సీతారామ రీ డిజైన్ పేరుతో బీఆర్ఎస్ పార్టీ గొప్పోలకు పోయి పేదోడి సొమ్మును దుర్వినియోగం చేసిందని. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వీలైనంత పొదుపు చేస్తూ సీతారామ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ఏర్పాటు చేస్తున్నామని. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 550. కోట్లు పాత పేమెంట్లు చేశామని నిద్రపోతున్న కాంట్రాక్టర్లను మేల్కొల్పి సీతారామ 1 లక్ష 75 వేల ఎకరాల ఆయకట్టును స్దిరించేందుకు 93 కోట్లు ఖర్చుపెట్టి 9.6 కిలోమీటర్లు ఏన్కూరు వద్ద లింకు కెనాల్ ను ఏర్పాటు చేశామని. ప్రజల సొమ్ము నిరుపయోగంగా గత ప్రభుత్వం ఖర్చు పెట్టింది. కానీ ఇందిరమ్మ రాజ్యం వచ్చాక యుద్ధ ప్రాతిపదికన కెనాల్ పూర్తి చేస్తున్నామని. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పదవి నుంచి దిగిపోయే నాటికి రాష్ట్రం యొక్క అప్పు 7. లక్షల 19 వేల కోట్లు వుంది. ప్రతి నెల ఈనాటి తెలంగాణ ప్రభుత్వం 6 వేల కోట్లు వడ్డీనే చెల్లిస్తుందని ఆయన తెలిపారు, రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బందుల్లేకుండా చిత్తశుద్ధితో 31 వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని. నిబద్ధతతో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల నెరవేర్చేందుకు ప్రభుత్వం అర్హులైన రైతులకు రుణమాఫీ చేస్తుందని గ్రామీణ ప్రాంతాలలో తెల్ల రేషన్ కార్డులు ఆరోగ్యశ్రీ కార్డులు ఇబ్బందులు ఉన్నాయని. రాబోయే కొద్ది రోజుల్లో అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డులు ఆసరా పింఛన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఇందరమ్మ రాజ్యమన్నారు ఆయన అన్నారు, రాష్ట్రంలో భూమి ఉన్న



ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండేందుకు భరోసా కల్పించేందుకు చట్టాన్ని సవరించబోతున్నామని ప్రజల అభిప్రాయాలతో రెవిన్యూ చట్టాన్ని మార్చబోతున్నామని ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ పాలనలో ఇళ్ల స్థలాల రెగ్యులరేషన్ చేసేందుకు 25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని రాబోయే మూడు నెలల లోపు నాణ్యమైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను అప్రూవల్ చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని. గడిచిన ప్రభుత్వం యొక్క పాపాలే ఈనాటి రైతు ఆత్మహత్యలకు కారణాలని బీఆర్ఎస్ కాపట ప్రేమ కపట నాటకాలను రైతులు,నిరుద్యోగ యువతులు ప్రజలు గమనిస్తున్నారని చిత్తశుద్ధితో కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్ను ప్రకటిస్తే ప్రధాన ప్రతిపక్ష నాయకులు కారు కోతలకు కుస్తున్నారని. మళ్లీ నోరు తెరిస్తే ప్రతిపక్ష



హెూదా కూడా లేకుండా పోతుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు, మొన్న కేంద్ర ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనీసం తెలంగాణ రాష్ట్ర పేరు ఉచ్చరించకపోవడం బడ్జెట్ కేటాయించకపోవడం దారుణమని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించి రాష్ట్రానికి రావలసిన నిధులు సముచిత స్థానం కల్పించాలి ఆయన కోరారు, రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడతగా 4.5 లక్షల ఇల్లు ఈ నెల ఆఖరి కల్లా ప్రారంభించబోతున్నామని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విస్మరించిన పంటల భీమా కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని రైతును రాజకీయాలనేదే కాంగ్రెస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్, సీతారామ ప్రాజెక్టు అధికారులు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఐఓసీఎల్, హెచ్చిసిఎల్ & తాసిల్దార్ కార్యాలయాల్లో కేరళ వరద సహాయ నిధి వసూలు





**జ్యోతి నగర్ ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేరళ రాష్ట్రంలో కొండ చరియలు విరిగిపడి వరద భీభత్సం మూలంగా ఆస్తి, ప్రాణ నష్టం జరిగిన వైనాట్ ప్రజానీకానికి సహాయం అందించదానికి గురువారం సిఐటియు నాయకులు ఐఓసీఎల్, హెచ్చీసీఎల్ లోని డ్రైవర్లు మరియు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది నుండి రు.1235/-విరాళాలు సేకరించారు. సేకరించిన ఈ డబ్బును జిల్లా కమిటీ నుండి రాష్ట్ర కమిటీ ద్వారా కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, కోశాధికారి ఎం రామాచారి, మరియు సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ, కన్వీనర్, గీట్ల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలల్లో సాధికారత దిశగా పయనించాలి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:** మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కమన్ పూర్ మండలంలోనీ కామన్ పూర్ పోలీసు స్టేషన్, ఎంపీడీవో ఆఫీసు, మండల సమాఖ్య కార్యాలయం, శ్రీ ఆది మహిళ శక్తి టైలరింగ్ సెంటర్ నందు పలు కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్ర్యమాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ మరియు జెండర్ స్పెషలిస్ట్ జే. సుచరిత మాట్లాడుతూ మహిళలలో వచ్చే రకరకాల వ్యాదులు,రుతు క్రమం మరియు పరిశుభ్రత గురించి మహిళా సాధికారత నేపథ్యం గురించి చర్చించారు. అలాగే లింగ వివక్షత, లింగ నిర్ధారణ, టోల్ ఫ్రీ నెంబర్లు, సైబర్ నేరాల గురించి సంక్షేమ పథకాలు వాటి ఆచరణ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సురేష్ , ఎస్సై మామిడాల చంద్రశేఖర్, ఏపిఎం - శైలజ శాంతి, సీసీ - ఎల్లమ్మ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సరస్వతి, మండల సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శి మరియు మండల కమిటీ సభ్యులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్ ,సైబర్ క్రైమ్ , టి-సేఫ్ యాప్ , చైల్డ్ లైన్, గంజాయిల సమాచార, సహాయ పోస్టర్ ఆవిష్కరణ

**- ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ప్రజా రక్షణ , పోలీస్ భాధ్యత : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,**




**జ్యోతి నగర్ ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** షీ టీమ్స్ ,సైబర్ క్రైమ్ , టి-సేఫ్ యాప్ , చైల్డ్ లైన్ , గంజాయి కి సంబంధించిన ఏదైనా సమాచారం అందించడం కోసం మరియు ఎవరైనా ఆపద సమయం లో పోలీస్ సహాయం కోసం, ప్రజల్లో చైతన్యం కల్పించడానికి రూపొందిన వాల్ పోస్టర్‌ను. గురువారం సిపి కార్యాలయం లో రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ .... పెట్రోల్ కార్,బ్లూ కోల్ట్స్ సిబ్బంది నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహిస్తూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ ఎవరైనా అనుకోని ఆపదలో చిక్కుకున్న సమయంలో డయల్ 100 కాల్ చేస్తే వెంటనే సత్వర స్పందన కలిగి తమను కాపాడేందుకు పోలీసులు వస్తారని భరోసా కల్పిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ను వినియోగిస్తూ జిపిఎస్ మ్యాప్ ఆధారంగా బాధితులను క్షణంలో చేరుకొని తక్షణ సహాయం అందించడం జరుగుతుంది. మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని, మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు షిటీమ్స్, ఆధ్వర్యంలో విద్యార్థినీలు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నారని రామగుండము పోలీస్ కమీషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) అన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో లిరామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రత కోసం, ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో భద్రతకు తక్షణ సహాయం అందించడానికి, లైవ్ లొకేషన్ షేర్ చేయడానికి, ప్రయాణమార్గం నావిగేట్ చేయడానికి, ఆకస్మిక మార్పులు జరిగినప్పుడు పసిగట్టి పోలీసులు అప్రమత్తం కావడానికి వీలైన అనేక ప్రత్యేక ఫీచర్లతో %ు-ూాఖీజు% యాప్ రూపొందించారని ఇట్టి యాప్ ను అందరు ఉపయోగించుకోవలన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకొంటుందని దాని వలన వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి , రామగుండం కమిషనర్ పరిధిలో గంజాయి, మత్తు పదార్థాల అక్రమ రవాణా, సరఫరా, క్రయ, విక్రయాలకు పాల్పడేవారి,పేకాట, కోడి పందాలు ఆడేవారిపై, గుడుంబా తయారీ, అక్రమ రవాణా,ఉద్యోగాలు ఇప్పిస్తామని డబ్బులు వసూలు చేసేవారి, ఇల్లీగల్ ఫైనాన్స్, భూ కబ్జాలకు పాల్పడుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, ఇతర చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాల సమాచారాన్ని లిపోలీస్ కంట్రోల్ రూం నెంబర్ 8712656597, 8712656607 లకులి ఇవ్వాలని, పాల్పడే వారిపై సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా వుంచబడుతాయని సిపి గారు తెలిపారు.సాదారణగా ప్రజలు అత్యాశ, అమాయకత్వం వలన సైబర్ నేరాలకు గురి అవుతున్నారని అనారు. ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరగాళ్ళు ఎన్నో రకాలుగా అమాయక ప్రజల నగదును దోచుకుంటున్నారని, సైబర్ నేరాల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏదైనా సైబర్ నేరగాని చేతిలో మోసపోయిన వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా %ష్ట్రజూం://ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీఙ.ఱఅ%/ ద్వారా ఫిర్యాదు చేయాలని సిపి గారు కోరారు.

ఈ కార్యక్రమం లో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్,మంచిర్యాల జిల్లా షీ టీమ్ ఇంచార్జి యస్.ఐ. వి. హైమ, పెద్దపల్లి షీ టీమ్ ఇంచార్జ్ ఏ.యస్.ఐ.మల్లన్న, సిబ్బంది కానిస్టేబుల్స్ సతీష్, శ్రావణ్ కుమార్,సురేష్ మరియు మహిళా కానిస్టేబుల్స్ జ్యోతి, స్నేహాలత పాల్గొన్నారు.

# ఆర్మ్డ్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన సిపి

**- క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత**
**- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**




**జ్యోతి నగర్ ఆగస్టు 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** రామగుండము పోలీస్ కమీషనరేట్ లో పని చేస్తున్న సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. వర్షాకాల సమయంలో విధినిర్వహణలో భాగంగా వెసుకోవడానికి పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం లో భాగంగా వచ్చిన రెయిన్ కొట్స్ ను ఆర్మ్డ్ సిబ్బందికి గురువారం సిపి పోలీస్ కార్యాలయంలో రామగుండము పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజి) అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ .... క్షేత్రస్థాయిలో పని చేసే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో రెయిన్ కోట్స్ ఎంతగానో పయోగపడతాయన్నారు. విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహించాలని, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, కన్న మధు , మల్లేషం, శ్రీనివాస్ పాల్గొన్నారు .

# తెలంగాణ పోలీసు అకాడమీలో విశ్వంభర గ్రౌండ్‌లో బీఓఏసీ ట్రాక్ ప్రారంభం





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 08/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర పోలీస్ అకాడమీలో 860 మంది మహిళా పోలీస్ కానిస్టేబుళ్లకు అవసరమైన బ్యాటిల్ అబ్‌స్టాకుల్ అస్సాల్ట్ కోర్స్ ట్రాక్ ను అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్ విశ్వంభర గ్రౌండ్ లో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ మాట్లాడుతూ.. పోలీస్ శిక్షణలో ఈ కోర్సు ఎంతో ముఖ్యమైందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ లో శిక్షణ పొందుతున్న దాదాపు 860 మంది మహిళా కానిస్టేబుళ్లకు మెరుగైన యుద్ధ విద్యలు, మెళకువలు, శత్రువులను ఎదుర్కొనే శక్తిని ఈ కోర్సులో నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ట్రైనీస్ డెమో ద్వారా అన్ని ఓపిటికల్స్ ప్రదర్శించారు. ఈ ట్రాక్ నిర్మాణంలో పాలుపంచుకున్న అధికారులను డైరెక్టర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమములో జెడి డి.మురళీధర్, ఐపిఎస్ డిప్యూటీ డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, సి.నర్మద, అసిస్టెంట్ డైరెక్టర్లు పీటీసీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, కెవిఆర్ కె ప్రసాద్, జి.వెంకట రావు, రమణ, భూపాల్, వి.శ్రీనివాస్, శ్రీదేవి, డాక్టర్ రమాదేవి, ఇన్- డోర్, అవుట్ - డోర్ ఫాకల్టీ మెంబర్లు, ట్రైనీ మహిళ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పెద్దపల్లి మండల శక్తి కేంద్ర ఇన్చార్జిల సమావేశం



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 08 అక్షరం న్యూస్:**

పెద్దపల్లి రూరల్ మండలం శక్తి కేంద్ర ఇన్చార్జిలతో మండల సమావేశం గురువారం నిర్వహించారు ఈ సమావేశంలో బిజెపి నాయకులు ఆగస్టు 11నుండి 15 వరకు అన్ని గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని హర్ ఘర్ తిరంగా పేరుతో పిలుపునివ్వడం జరిగింది నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసేలా చూడాలని చెప్పడం జరిగింది అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మెనిపెస్టోలో చెప్పినట్లు రైతులందరికీ రుణమాఫి చేయకుండా రైతులకు కేవలం తూతూ మాత్రంగా మాత్రమే రుణమాఫీ చేయడం జరిగినది అని రుణమాఫీ కానీ రైతుల కోసం రైతు భరోసా మీద మరియు రైతు సమస్యలపై ప్రతి గ్రామ గ్రామాన రచ్చబండ కార్యక్రమాలకి పిలుపు ఇవ్వడం జరిగినది రచ్చబండ కార్యక్రమాలు విజయవంతం చేయాలని అలాగే స్థానిక సంస్థల ఎలక్షన్లు సమీపిస్తున్న నేపథ్యంలో వార్డు మెంబర్లు గ్రామ సర్పంచులు ఎంపిటీసీ జడ్పీటీసీలు గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ మండల అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ మండల ఇంచార్జ్ ఒల్లె తిరుపతి తంగెడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు గాండ్ల రాజేశం ఏళ్ళంకి పోషాలు ఉపేందర్ సబ్బు మల్లయ్య ఉమేష్ వేణు పలువురు పాల్గొన్నారు.

# పేద ఆడబిడ్డ పెళ్లికి అల్లం వినోద్‌రెడ్డి చేయూత

**- విజ్ఞన్న యువసేన ఉదారత**

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 08 అక్షరం న్యూస్ :**



పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో ని చందపల్లి కి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చిట్టవేన లక్ష్మి కూతురు రమ్య వివాహానికి విజ్ఞన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి 100 కిలోల బియ్యం అందించి చేయూతనిచ్చారు ఈ సందర్భంగా అల్లం వినోద్ రెడ్డికి రమ్య తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ లు భూతగడ్డ సంపత్ నేతేట్ల స్వరూప కుమార్ తాడూరి పుష్పకళ శ్రీమాన్ సీనియర్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ నక్క సంతోష్ సంఘము పాపయ్య ఉప్పల గోపి చిలుకల సతీష్ గుండేటి రాజు గొడుగు మల్లేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా భద్రత నియమాలు పాటించాలి

**- డి ఎం ఎస్ సుధీర్ గణపతిరావు**

**-ఓ సి పి-2 ఉపరితల గనిని సందర్శించిన డి.ఎం.ఎస్.మెకానికల్**




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 08 అక్షరం న్యూస్:**

ప్రమాదాలు జరుగకుండా భద్రతా నియమాలను తప్పకుండా పాటించాలని, అనుక్షణం అప్రమత్తతతో విధులు నిర్వహించాలని హైదరాబాద్ సౌత్ సెంట్రల్ జోన్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మెకానికల్) సుధీర్ గణపతి రావు భైసరే అన్నారు.

గురువారం ఆయన ఆర్.జి-3 ఏరియా లోని ఓసిపి-2 ఉపరితల గనిని సందర్శించారు. ఆర్.జి రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్.ఎన్ గుప్తా, ఆర్.జి-3 ఏరియా జి.ఎం ఎన్.సుధాకర రావు పుష్పగుచ్చాన్ని అందజేసి స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశం లో భద్రతకు సంబంధించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

గని లోపలికి వెళ్ళి యంత్రాలను పనితీరు మరియు భద్రత పరికరాల వినియోగాన్ని పరిశీలించి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి విధినిర్వహణ లో భద్రత నియమాలు పాటిస్తూ సంభందిత పరికరాలను తప్పక వాడాలని అన్నారు. ప్రమాదాలు జరుగకుండా తగిన చర్యలు చేపట్టాలని సంభందిత అధికారులకు తెలియజేశారు.

ఆర్.జి-3 ఏరియా జీ.ఎం ఎన్.సుధాకర రావు గనిలో చేపడుతున్న భద్రత చర్యల వివరాలను తెలియజేశారు.

వారితో పాటు ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర బాబు,ప్రాజెక్ట్ అధికారి కె.రాజేందర్,ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎం.నాగరాజు,మేనేజర్ కె.వి.రామారావు లతో పాటు ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# శాశ్వత పరిష్కార దిశగా పనులు

**- మేయర్ శాంతి కోటేష్ గౌడ్...**

**అక్షరం,జవహర్ నగర్ :**

భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని అందించే దిశగా భూగర్భ డ్రైనేజీ పనులను చేపడుతున్నట్లు కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ అన్నారు.

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని మూడవ డివిజన్ లో 14 లక్షల రూపాయల సాధారణ నిధులతో భూగర్భ డ్రైనేజీ పనులను కార్పొరేషన్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్, శాగంటి వెంకటేష్, మానుపాటి వెంకటేశం, అశోక్ గుప్తా, సుధాకర్ గౌడ్, కటకం శ్రీనివాస్, వీరేష్, రాజు, శ్యామల, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

